



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 20, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




### హైదరాబాద్‌లో క్యాపిటల్ ల్యాండ్

## రూ.450 కోట్ల పెట్టుబడి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### ఆ సంస్థ ప్రతినిధులతో సీఎం బృందం ఎంవోయూ

సింగపూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ పర్యటన కొనసాగుతోంది. తాజాగా క్యాపిటల్ ల్యాండ్ ప్రతినిధులతో భేటీ అయ్యింది. హైదరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడికి ఆ సంస్థ ముందుకొచ్చింది. నగరంలో లక్ష చదరపు అడుగుల మేర భారీ ఐటీ పార్కు నిర్మించనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో సీఎం బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రూ.3,500 కోట్ల పెట్టుబడులకు ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల సమీపంలోని మీర్‌ఖాన్‌పేటలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్‌ను స్థాపించేందుకు ఈ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది.

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తాం: అమిత్‌షా

**ఏపీలో అమిత్ షా పర్యటన.. ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు**

**ఎన్ఐడీఎం ప్రాంగణానికి ప్రారంభోత్సవం.. కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కలిసి హాజరైన సీఎం చంద్రబాబు**

**కూటమికి చరిత్రాత్మక విజయం : అమిత్ షా. ఎక్కడ ఏ విపత్తు జరిగినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్: సీఎం చంద్రబాబు**



కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీలో పర్యటిస్తున్నారు. ఇవాళ ఆయన కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన ఎన్ఐడీఎం ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. తెలుగులో ప్రసంగించలేకపోతున్నందుకు అందరూ తనను క్షమించాలని నవ్వుతూ అన్నారు. ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని వెల్లడించారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా ధ్వంసం చేసిందో అందరికీ తెలుసని, గత ప్రభుత్వం చేసిన విధ్వంసం మానవ విపత్తుకు సంబంధించినదని అన్నారు. ఆ విపత్తు నుంచి రక్షించేందుకు ఎన్డీయే కూటమి వచ్చిందని అమిత్ షా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం గురించి చింతించవద్దని... ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుల నాయకత్వంలో ఏపీలో అంతకు మూడింతల ప్రగతి సాధిస్తామని భరోసా ఇచ్చారు. గడచిన ఆర్నెల్లలోనే ఏపీకి రూ.3 లక్షల కోట్ల విలువైన సహకారం అందించామని చెప్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల ప్యాకేజి ప్రకటించామని, ఆంధ్రుల ఆత్మగౌరవంతో ముడిపడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ముందుకు తీసుకెళతామని చెప్పారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని బుట్టదాఖలు చేసిందని, తాము అమరావతికి చేయూతనందిస్తామని తెలిపారు. హడ్కో ద్వారా అమరావతి నిర్మాణానికి రూ.27 వేల కోట్ల సాయం అందిస్తున్నామని అమిత్ షా వివరించారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై సీఎం చంద్రబాబుతో చర్చించానని అన్నారు. 2028 లోపు ఏపీ మొత్తం పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు పారిస్తామని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు ప్రధాని మోదీ అండదండలు ఉన్నాయని స్పష్టం చేశారు. విశాఖలో రూ.2 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు వస్తున్నాయని, విశాఖ రైల్వే జోన్ ను కూడా పట్టాలెక్కించామని అమిత్ షా వెల్లడించారు. ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మొదట గుర్తొచ్చేది ఎన్డీఆర్ఎఫ్ అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో కలిసి సీఎం చంద్రబాబు కూడా పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్, ఎన్ఐడీఎమ్ సౌత్ క్యాంపస్ భవనాలను అమిత్‌షాతో కలిసి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర: భట్టి విక్రమార్క..



ఖమ్మం: తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన


(మిగతా 2వ పేజీలో)

## ముగిసిన సంక్రాంతి సెలవులు... విజయవాడ బస్టాండ్, రైల్వేస్టేషన్ లో కిటకిట

ముగిసిన సంక్రాంతి సెలవులు...
విజయవాడ
బస్టాండ్, రైల్వేస్టేషన్ లో కిటకిట
రేపటి నుంచి తెరుచుకోనున్న విద్యాసంస్థలు
పిల్లలతో తిరుగు ప్రయాణమవుతున్న కుటుంబాలు
అదనపు బస్సులు ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ



## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం..



ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. భక్తుల గుడారాల్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో భయభ్రాంతులకు గురైన భక్తులు శిబిరాల నుంచి బయటకు పరుగులు తీశారు. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో సెక్టార్ 5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగ ఎగసిపడుతోంది. 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. అయినా మంటలు అన్ని వైపులా విస్తరిస్తున్నందున పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో మంటలు

(మిగతా 2వ పేజీలో)

## ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎంలకు భూమి కేటాయించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు: పవన్ కల్యాణ్

### ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న పవన్

### ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని వెల్లడి

### మూగ జీవాల ప్రాణాలు కూడా కాపాడారని ప్రశంసలు



కృష్ణా జిల్లా కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది లక్షల మంది ప్రాణాలు కాపాడారని, ముఖ్యంగా, విజయవాడ వరదల్లో ఎన్డీఆర్ఎఫ్ సేవలు మర్చిపోలేమని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ 18 వేలకు పైగా

(మిగతా 2వ పేజీలో)



## శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఆర్వి ఉమెన్స్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళ లకు వైద్య శిబిరం

### వైద్య శిబిరానికి అన్ని ఏర్పాట్లు కల్పించిన సంక్షేమ సంఘం అధ్యక్షుడు అజయ్ యాదవ్

ఎల్బీనగర్, జనవరి 19: వనస్థలిపురం డివిజన్ పరిధిలోనిశక్తి నగర్ కాలనీ మహిళల విజ్ఞప్తి మేరకు ఆర్వి ఉమెన్స్ క్లినిక్ నేతృత్వంలో శక్తి నగర్, ఓంకార్ నగర్, అనురాధ కాలనీ, రేడియో కాలనీ, మల్లికార్జున్ నగర్, ఇంజనీర్స్ కాలనీ, శ్రీకృష్ణ నగర్, తిరుమల కాలనీ, యశోద నగర్ కాలనీలతో పాటు పరిసర కాలనీల మహిళలకు ప్రత్యేకంగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య శిబిర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. శక్తి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మహిళల కోసం ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో హాజరైన వైద్యుల కోసం తమ సంక్షేమ సంఘం భవనంలో అన్ని ఏర్పాటలు చేశామని శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అబ్బన గోని అజయ్ యాదవ్ తెలిపారు. ఆర్ వి ఉమెన్స్ క్లినిక్ వైద్యురాలు డాక్టర్, ఏ. మనోగ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కాలనీ సంక్షేమ సంఘం శక్తి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బనగొని అజయ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎండి. ఖాదర్, కోశాధికారి కె. కిష్టయ్య,వైస్ ప్రెసిడెంట్ వంగాల రాంరెడ్డి, సంతోష్ రెడ్డి గౌరవ అధ్యక్షులు కాసర్ల వెంక రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జింకపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలి

### - మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 19పద్మశాలిలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు అన్నారు. రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో ఆదివారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమకం జక్కుల చంద్రశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి వంశ వృక్షం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, యువజన సంఘం అధ్యక్షుడు సామల సతీష్, కార్యదర్శులు మామిడాల లక్ష్మీనారాయణ, ఆడెపు రాజీవ్, మ్యాకల రమేష్, శ్రీరాముల సత్యనారాయణ, కోశాధికారి చిలువేరి నర్సయ్య, ఉపాధ్యక్షులు సింగనీ సతీష్, కార్యదర్శి అనుమల్ల చంద్రతేజ, ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధానకార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మచ్చ శేఖర్, హనుమాన్ దేవాలయ చైర్మన్ దాసరి గంగాధర్, సలహాదారులు సామల్ల గోపాల్ ఆడేపు నర్సయ్య, పోపా అధ్యక్షులు ఎలిగేటి రాజా కిషోర్, కార్యదర్శి గుట్ట సత్యనారాయణ, అష్టమవాడ పెద్దలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో భారత మాత పూజోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 19జగిత్యాల జిల్లా రాయికల్ మండల%శీ% లో గల మైతపూర్ మరియు కొత్తపేట గ్రామాలలో ఆదివారం రోజున ధర్మ జాగరణ సమితి లోని అనివార్య కార్యక్రమలలో ఒకటైన భారతమాత పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ధర్మ జాగరణ ప్రాంత పరియోజన ప్రముఖ్ దయానంద మాట్లాడుతూ భారతమాత ను మన తల్లిగా ఆరాధిస్తూ స్వాతంత్రయోధులతో కలిపి ప్రతి యేటా ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు... ఈకార్యక్రమంలో ధర్మ జాగరణ ప్రముఖ్ తిరుకోవెల సురేందర్ , జగదీష్, లింగారెడ్డి, రాము, శ్రీనివాస్, కొత్తపేట నుండి మాజీ సర్పంచ్ రాజేష్ ఎంపీటీసీ శ్రీనివాస్, గంగాధర్ అర్చకులు శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వనస్థలిపురం డివిజన్ సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని విజ్ఞప్తి

### - రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటిని కలిసిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి

ఎల్బీనగర్,జనవరి 19: వనస్థలిపురం డివిజన్ సమస్యల పరిష్కారంతో పాటు ప్రధానంగా వాటర్ పైప్ లైన్, పార్కుల అభివృద్ధి, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్ ల ఏర్పాటు తో పాటు మౌలిక వసతుల కల్పన కోసం సహకరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను వేరు వేరుగా డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కలసి వినతి పత్రం సమర్పించారు. వనస్థలిపురం డివిజన్లో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కార్పొరేటర్ కోరారు. సాధ్యమైనంత త్వరలోనే సమస్యలను పరిష్కారం చేస్తామని మంత్రులు హామీ ఇచ్చినట్లు వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. సుఖ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పగండ్ల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవెందర్ రెడ్డి కుప్పగండ్ల గ్రామస్తులు గత కొన్ని రోజులుగా తీవ్ర త్రాగు నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని స్పందించిన రాఘవేందర్ రెడ్డితన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ"3,00,000 (మూడు లక్షలతో) నిర్మాణం పూర్తిచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఈరోజు ప్రారంభించి గ్రామస్తులకు ఉచిత త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్–సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కుప్పగండ్ల గ్రామంలో పర్యటించడం ఆనందంగా ఉందని,గ్రామంలో ఎప్పుడు ఏ సమస్య ఉన్న ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యాన్ని సంబంధించిన విషయం అని,అలాంటిది మనం త్రాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజల ఎవ్వరు కూడా త్రాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడొద్దని నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని,ఇంకా ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు భవిష్యత్ లో కూడా ఇంకా పెద్ద ఎత్తున అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు మాట్లాడుతూకుప్పగండ్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి పదిహేను రోజులలో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి మా సమస్యను తీర్చిన సుంకిరెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్,దామోదర్ రెడ్డి,చెన్నయ్య గౌడ్,శ్రీను సాగర్,రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్,ప్రభాకర్ సాగర్,శివరాజ్ గౌడ్,రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్,కృష్ణ,బాలరాజు, మురళీ యాదవ్,ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న నల్లగొండలో కెటీఆర్ రైతు మహాదర్నాను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు






మిర్యాలగూడ , జనవరి 19:– ( వార్త మిర్రర్) ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ లో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా మహా దర్నా నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్రావు తెలిపారు .రైతు దర్నాకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ రానున్నారన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు.. కెసిఆర్ గారు రైతు బంధు కింద 10 వేలు ఇచ్చారు.. కాగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 15 వేలు ఇస్తామని చెప్పి అధికారములోకి వచ్చి సంవత్సరం దాటిన ఇంతవరకు ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సకాలములో అమలు చేసి చిత్తశుద్ధిని నిలబెట్టుకోవాలని తెలిపారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా 21న రైతు దర్నా చేపట్టామని దర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విధ్యార్ధులు, మహిళలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని కోరారు. సమావేశంలో డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పీ కో–ఆప్షన్ సభ్యులు మోహ్సిన్అలీ, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అంగోతు హాతీరాంనాయక్, మక్దూంపాషా, ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, మట్టపల్లి సైదయ్య యాదవ్, పాలుట్ల బాబయ్య, ధనావత్ బాలాజీనాయక్, కుర్ర సేవ్య నాయక్, అమరావతి సైదులు, చోగాని బిక్షం గౌడ్, మిర్యాల మధుసూదన్, జెర్రిపోతుల రాములుగౌడ్, పేరాల కృపాకర్ రావు, షోయబ్, బారెడ్డి అశోక్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, పునాటి లక్ష్మీ నారాయణ, ఐల వెంకన్న, సందేశీ అంజన రాజు, రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, దుర్గా ప్రసాద్ గుడిసె, మజ్జిగపు సుధాకర్రెడ్డి, నాగభూషణం, కట్టా మల్లేష్ గౌడ్, కోల రామస్వామి, ప్రకాష్ నాయక్, ఫయాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది పెండింగు వేతనాలు తక్షణమే చెల్లించాలి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 19

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క గత పెండింగ్ వేతనాలు కై 2024 మే నెల నుండి నవంబర్ వరకు తక్షణమే ఈ వేతనాలు ఇవ్వాలని ఈ వేతనాలకు టీ, జీ, యస్,బి,పాస్ , ద్వారా గ్రామ పంచాయతీ లో 139 కోట్ల 78 లక్షల 49 వెలు జమ చేస్తూ గౌరవ పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ జీ,వో ( సర్క్యులర్ ) జారీ చేసింది.కావున జిల్లా, మండల పంచాయతీ అధికారులు వేతనాలు ఇవ్వటం లో ప్రత్యేక బాధ్యత తీసుకొని ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నాం అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా కార్యదర్శి పులి మల్లేశం కోరారు.

## అధైర్య పడొద్దు అండగా నేను ఉంటా.

### - బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి ఊర్కొండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండమండలం జగబోయినపల్లి గ్రామంలో కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకున్నతక్షణమే స్పందించే మంచి మనసున్న బిజెపి రాష్ట్ర నాయకుడు జనార్దన్ రెడ్డివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూతక్షణ సహా యంగా వారి కుటుంబానికి రూ"5000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఓట్లేసి గెలిపించిన రైతులను..మోసం వేసి కాంగ్రెస్ ప్రభుత్వం

### - బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల కేంద్రంలో రైతుల సమస్యల పై బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి హాజరవ్వడం జరిగింది.

ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపడం సరైనది కాదు అని రైతు పండించినటువంటి పంటకి గిట్టుబాటు ధరతో పాటు సన్నవడ్లకు ఇస్తానన్న రూ"500 రూపాయల బోనస్ మరియు పెండింగ్ లో ఉన్న పాల బిల్లుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని అదేవిధంగా నిరుద్యోగ భృతి మరియు రైతు భరోసా మరియు వృద్ధాప్య పింఛన్లు వెంటనే నాలుగు వేల రూపాయలు అర్హులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ఊర్కొండ మండల బిజెపి తరపున తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టి కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యేలను రోడ్ల పై తిరగకుండా చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊర్కొండ మండల అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల లక్ష్మారెడ్డి, పరుశురాం శివ సందీప్ కుమార్ బుచ్చన్న సుందరయ్య వెంకటేష్ సీనయ్య మల్లేష్ రవీందర్ కరుణాకర్ రెడ్డి మల్లేష్ పుర్నదీప్ రెడ్డి వేణు మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబ కళ్యాణ మహొత్సవం కార్యక్రమంలో పాల్గొన్న

### భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పరిధిలోని తుర్క పురం గ్రామ మాజీ సర్పంచ్ మరియు శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ అరుణ దంపతుల నివాసంలో జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబ కళ్యాణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, క్యామ మల్లేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, తదితర నాయకులు మల్లికార్జున స్వామి భ్రమరాంబ కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జున భ్రమరాంబ కళ్యాణ మహొత్సవం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వానికి 6 గ్యారెంటీలను అమలు చేయకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ముందా.

### అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు- బాత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక హామీలు, 6 గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ముందా అని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు బాత్క అశోక్ యాదవ్, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు, ముఖ్యంగా మహిళలు కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు ప్రతినెల 2500/హామీ, విద్యార్థినీలకు స్కూటీలు, రైతు భీమా, రైతు బంధు బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, బీసీ కులాల అభివృద్ధికి, చాపల పంపిణీ ,గొర్ల పంపిణీ, మహిళల కోసం న్యూట్రిషన్ కిట్లు, కెసిఆర్ కిట్లు, ప్రజలకు అందజేసి, స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు, అన్నాజీ పురం గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బత్క అశోక్ యాదవ్



## చెర్వి శాన్విక- చరణ్ తేజల నూతనపట్టువస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న

### భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని శ్రీదేవి కన్స్ట్రక్షన్ హాల్లో జరిగిన, చెర్వి హన్సిక-చరణ్ తేజ్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాసంపల్లి వెంకటేష్ గారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



## రాయికల్ లో పర్యటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 19ఆదివారం రోజు రాయికల్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా విస్డం హైస్కూల్ నూతన భవనంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం ( ట్రస్మా ) సభ్యులతో సమావేమయ్యారు. ప్రతి ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల మద్దతు తోపాటు మండలంలోని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. తాను గెలిస్తే బడ్జెట్ పాఠశాలల బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. అనంతరం రాయికల్ మండల ట్రస్మా సభ్యులు పూలమాల, శాలువాతో శేఖర్ రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, గౌరవాధ్యక్షులు బోగ రవి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, బాలె శేఖర్, కైరం సత్యం, వేణుగోపాలరావు, రవీందర్ రెడ్డి , రాజు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కుటుంబ సభ్యులను పరమార్శించిన బీసీ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

మునుగోడు మండలం ఎల్లగల గూడెం గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్ట్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం యాదవ్ మాత్రృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ ఈ నెల 15వ తేది బుధవారం రోజున పరమపదించిన దరిమిలా ఈరోజు 5వ రోజు సందర్భంగా వారి నివాసం కు వెళ్లి పార్వతమ్మ చిత్ర పటానికి పూలతో నివాళులర్పించడంతో పాటు సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించిన బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వీరమళ్ళ లింగయ్య గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఘనం నర్సింహా కురుమ, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రియల్ ఎస్టేట్ చరిత్రలో ఇదొక కొత్త అధ్యయనం.? కొన్న ప్లాటు అమ్ముకోవాలన్న అవస్థలు పడుతున్న జనం.

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ లేకపోవడంతో హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో కొన్న ప్లాట్లు అమ్ముకోవాలన్న, అవస్థలు పడుతున్న జనం.! కొత్త ప్రభుత్వం లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అప్పుల కుంపటి అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి, రాష్ట్ర మంత్రుల వరకు చేసే ప్రకటనలతో రియల్ ఎస్టేట్ దివాలా తీయడం ఇదొక నిదర్శనం, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భవిష్యత్తు ప్రశ్నాధికారంగా మారింది, దీనికి నిదర్శనమే ఈ బ్యానర్,,? రియల్ ఎస్టేట్ పుంజుకోవడం ఎలా.? రియల్ ఎస్టేట్ కు ప్రభుత్వ మద్దతు లేకపోవడం, హైడ్రా కార్యకలాపాలు ఒకవైపు, గత ప్రభుత్వం చేసిన అప్పులను బయట పెట్టడం మరొకవైపు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కరోనా సమయములో కంటే దిగజారడం మరొక కారణం. రియల్ ఎస్టేట్ పై పెట్టుబడులకు ప్రజలు ముందుకు రాకపోవడం. ఎవరు కారణం.? ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది.? రియల్ ఎస్టేట్ పుంజుకోవడం ఎలా..! రాష్ట్రం ఆర్థికంగా బలపడాలంటే రియల్ ఎస్టేట్ పుంజుకోవడమే మార్గం, అని రియల్ ఎస్టేట్ విశ్లేషకులు చెప్పున్నారు. ఇలాగే ప్రభుత్వం నిర్ణయాలు కొనసాగిస్తే రియల్ ఎస్టేట్ పుంజుకోవడం కష్టమని కూడా భావిస్తున్నారు, తెలంగాణ రియాల్టర్లు ప్రభుత్వం తీరు మారాలని చెబుతున్నారు, పనికిమాలిన పోర్ట్ సిటీ పబ్లిసిటీ మానుకొని, రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ పుంజుకోవడంలో ప్రభుత్వం సహకరించాలని రియాల్టర్లు కోరిక.

# కాలుష్య పరిశ్రమలకు, మద్దతు ఇచ్చే అధికారులకు వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలి

### ప్రముఖ పర్యావరణ వేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది జనవరి19తాగే నీటిని, పీల్చే గాలిని, భూమిని, పండే పంటలను కాలుష్యం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న రసాయన పరిశ్రమలకు, వారికి మద్దతు ఇస్తున్న అధికారులకు వ్యతిరేకంగా బాధితులు, రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఐక్యంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని ప్రముఖ పర్యావరణ వేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ కె పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య పరిశ్రమలకు, వారికి మద్దతిస్తున్న అధికారులకు వ్యతిరేకంగా బాధిత రైతుల నాయకుడు చౌటుప్పల్ డివిజన్ లోని పోచంపల్లి మండలం అంతమ్మగూడెం గ్రామానికి చెందిన గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బాధిత రైతులు, ప్రజలు నిరాహారదీక్ష చేశారు. ఈ నిరాహార దీక్షకు ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి తన సంపూర్ణ మద్దతును తెలుపుతూ మాట్లాడారు. చౌటుప్పల్ డివిజన్ లోని వివిధ గ్రామాలలో ఉన్న రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న జల, వాయు, కాలుష్యం వల్ల భూగర్భ జలాలు, భూమి పూర్తిగా కలుషితమైపోయి పంటలు పండక పోవడమే కాదు కాకుండా, రసాయన వ్యర్థాల వల్ల మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని, ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారన్నారు. పరిశ్రమలు విడుదల చేసే కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు కూడా పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పరిశ్రమలకే పరోక్షంగా సహకరిస్తున్నారని, పాలకులు కూడా పెట్టుబడిదారులకే వత్తాసు పలుకుతున్నారని ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి ఆరోపించారు. రసాయన పరిశ్రమలు విడుదల చేసే జల, వాయు కాలుష్యాన్ని తక్షణమే అరికట్టాలని, పరిశ్రమలకు సహకరిస్తూ ఉన్నతాధికారులకు తప్పుడు రిపోర్ట్ లు ఇస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కాలుష్యం వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 52 వేలను పూర్తిగా వెంటనే రైతులకు అందించాలి, జల వాయు కాలుష్యాన్ని అరికట్టలేని పరిశ్రమలను తక్షణమే ఇక్కడ నుండి తరలించాలి, అంతమ్మ గూడెం గ్రామంలో కంటిన్యూస్ ఆమ్బియెంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలి, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. బాయిత రైతులు చేపట్టిన పోరాటాన్ని సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించాలని, పోరాటం మరింత ఉధృతం చేయాలని ఆయన తెలిపారు. గుమ్మి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరాహార దీక్షలో రావుల శివరాజు, రావుల శశికిరణ్, వస్పరి లింగయ్య, నరసింహ, రావుల పాండు, వస్పరి హరి స్వరూప్, గుమ్మి అనసూయ, వస్పరి రేణుక, పార్వతమ్మ, శారదమ్మ, శశిరేఖ, అక్షిత లు పెద్ద ఎత్తున రైతులు మద్దతుగా పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోర్టు న్యాయవాదులకు క్రీడలు

మిర్యాలగూడ జనవరి 19:- (వార్త మిర్రర్) ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ఐదు కోర్టుల న్యాయవాదులకు ఆటల పోటీలను ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు శనివారం సాయంత్రం ప్రారంభించారు. పోటీలలో భాగంగా కారమ్స్, చెస్ తదితర ఇండోర్ ఆటలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి బిఎస్ఎన్.సుమాబాల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణరెడ్డి, ఎజిపి ఎస్.వేలాద్రి, న్యాయవాదులు ఎండీ.ఇబ్రహీం బి.ఉమ శంకర్ ,పవన్ ,సాయి ,కుమార్ రెడీ , ఎల్లయ్యలు పాల్గున్నారు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంస్థాన్ గ్రామానికి. క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామనడం హర్షణీయం.

### కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)సంస్థాన్ నారాయణపురం గ్రామంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తానని ప్రకటించిన, మునుగోడు శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు, క్రీడా మైదానమే కాదు, వాకింగ్ ట్రాక్, ఇతర వ్యాయామాలకు సంబంధించిన ఏర్పాట్లను మన గ్రామంలో త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు, గ్రామానికి సంబంధించిన ఎన్నో సమస్యల పరిష్కారానికై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో వారి ఆధ్వర్యంలో మన గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ ప్రభుత్వ హామీలతో పాటు, గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు, గ్రామంలోని విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయం, వ్యాపారం అన్ని రంగాల వారిని అభివృద్ధి పదంలో తీసుకురావడానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం అని అన్నారు, నారాయణపూర్ గ్రామంలో త్వరలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంకై, గ్రామంలోని గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దడానికి, యువతకు ఉపాధి కల్పనకు, ఉద్యోగ అవకాశాలకు, మన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడి సహకారంతో కృషి చేసామని తెలిపారు ఉప్పల లింగస్వామి






## రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ల కు ఉజ్వల భవిష్యత్




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 19

ప్రతి రైతు రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో సభ్యులుగా చేరడం తో తాము పండించిన పంటలను తామే అమ్ముకోవడంతో అధిక లాభాలు, మరియు అనేక ప్రయోజనాలు పొందవచ్చుని, రైతులందరు ఎక్కువ సంఖ్యలో సభ్యత్వం తీసుకోని సంస్థను బలోపితం చేయాలని అల్లీపూర్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అత్తినేని శంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో అల్లీపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సంస్థ బలోపేతం'పై అది వారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం నాబార్డ్ అధికారి అనిల్ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల కంపెనీల కి ప్రభుత్వం ఇచ్చే నిధుల గురించి, రైతులు పొందే ప్రయోజనాల గురించి వివరించారు. ఎక్కువ సంఖ్య లో రైతులు సభ్యత్వం తీసుకుని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేయనుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అల్లీపూర్ ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్ లు తిరుమల శంకర్, బొజ్జ దేవేందర్ రావు, ఎంబారి వెంకటేష్ , ఓరుగంటి రాజలింగం, సీఈఓ ఎంబారి రాకేష్, కిష్టంపేట మాజీ సర్పంచ్ తంగేళ్ల రమేష్, మాజీ ఉప సర్పంచ్ చింతలపెల్లి రాజేశ్వర్ రెడ్డి, నాయకులు ఆడెపు కృష్ణ, చాందు పాషా, పూదరి శ్రీనివాస్, గ్రామ రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.





## శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

శంకర్‌పల్లి, జనవరి: 19: (వార్త మిర్రర్)

శంకర్‌పల్లి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల సంఘం గౌరవ అధ్యక్షులు కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్, మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు రాములు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, జంగయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకట్రామ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుధీర్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, తలారి యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు.




## జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటంరాజ్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 19

యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో %డ% వీడియోగ్రాఫర్స్,ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శిగా గంగాపురం కాటంరాజ్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి భీమిరెడ్డి మాధవరెడ్డి,జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్,చౌటుప్పల్ మండలం ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి,తదితరులు పాల్గొన్నారు..




## నిజాలను నిర్భయంగా రాస్తున్న ప్రజాక్షేత్రం.. శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్..

శంకర్ పల్లి 'జనవరి :19:(వార్త మిర్రర్):నిజాలను నిర్భయంగా, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ, ప్రభుత్వందష్టికి తీసుకుపోతున్న పత్రిక ప్రజాక్షేత్రం దినపత్రిక అని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాక్షేత్రం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులకు, పాలకులకు వారధిగా పనిచేసి ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ ప్రజలకు, ప్రజాక్షేత్రం దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాక్షేత్రం ఎడిటర్ కాడిగల్ల ప్రవీణ్ కూమార్ పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 19చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శుభం ఫంక్షన్ హాల్ లో 1990-91 పదవ తరగతి బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. 34 సంవత్సరముల తర్వాత కలుసుకున్న మిత్రులు స్కూల్లో చదివే రోజులను జ్ఞాపకం చేయించుకుంటూ గత మధుర స్మృతులను నెమరు వేసుకొని ఉల్లాసంగా గడిపారు. ఒకరిని ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు.. ఆ రోజుల్లో చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీను, కందగట్ల కృష్ణ, దొడ్డి రాములు, ఉష్కాగుల వెంకటేష్, జంగయ్య, పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు..ఆటపాటలతోటి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.



## ఒకే కుటుంబంలో తల్లి, కొడుకులకు చెక్కులను అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల

వార్తా మిర్రర్ మోత్కూరు జనవరి 19మోత్కూర్.... ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల కొరకు అప్లై చేయగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సహకారం తో మంజూరైన చెక్కులను ఈ రోజు లిజిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి,గారి చేతుల మీదుగా లబ్ధిదారులు కోట రాజు 54,000 వేలు కోట నాగలక్ష్మి 19,000 వేలు మొత్తం 73 వేల రెండు చెక్కులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ టౌన్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ , టౌన్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మెంట నగేష్,అంబటి విజయ్ కుమార్, మెంట నర్సింహ, అన్నెపు మల్లేష్, కూరేళ్ల శ్రీరామ్,గోలుసుల దుర్గయ్య, గుండు శ్రీను,బీసు శ్రవణ్, అన్నెపు సతీష్, వంగరి రాములు,పల్లె భిక్షం, పసునూరి రమేష్, మెంట యాదగిరి, మడిపడిగ సాయి కృష్ణ,బుషిపాక నరేష్,కూరేళ్ల పక్కిర్, గాజుల మహేష్,యాలపట్ల సతీష్, దేశపాక వెంకటయ్య, కోట రమేష్,కొనతం రాములు, పాల్గొన్నారు



## CMRF చెక్కుల పంపిణీ

మన మహ్మదాపూర్ గ్రామానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి లబ్ధిధారు లకు చెక్కులపంపిణీ వారాల రాములు 60,000 రూపాయలు, పద్మ బెక్కెం బాలస్వామి 10,000 రుపాయలు,చిన్నపాగా కురుమయ్య బుచ్చన్న 9000 రుపాయలు వారికి వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన చెక్కులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు,మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు కలిసి మంజూరైన చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు. మంజూరు చేయించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులుగౌ"శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ"శ్రీ రేవంత్ రెడ్డి గారికి, మరియు,గ్రామ నాయకులకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బి???? ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ గారు, మరియు మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ గారు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్,రాజు, కురుమయ్య, పాల్గొన్నారు.



## గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా ఉన్నాయంటే..


బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. వరుసగా ధరలు పెరుగుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు..

బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అయితే.. గత కొంత కాలం నుంచి పసిడి ధరలు బ్రేకుల్లేకుండా పరుగులు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పదిగ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.81వేల మార్క్ దాటింది.. అయితే.. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయన్న విషయం తెలిసిందే.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. గోల్డ్, సిల్వర్ ధరలు స్వల్పంగా తగ్గాయి.. సోమవారం (20 జనవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.74,340, 24 క్యారెట్ల పసిడి ధర రూ.81,100 గా ఉంది. వెండి కిలో ధర రూ.96,400 లుగా ఉంది. బంగారంపై రూ.10 మేర.. వెండిపై రూ.100 మేర ధర తగ్గింది.

## సంస్థాన్ బిడ్డకి అరుదైనా గౌరవం

### జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ డాక్టరేట్ అవార్డు పొందిన ఆర్.బి. రాములు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 19:( వార్త మిర్రర్)తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డు మొదటి వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో చిట్టినగర్ లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు మరియు ఒరిస్సా రాష్ట్రాలవారీగా స్వచ్ఛంద సేవ సమస్త అసోసియేటెడ్ విత్ మాచవరం గౌరీ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించినటువంటి గణేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం ఏ మతమైనా ఏ కులమైన మానవుడు జీవించడం ద్వారానే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి మానవుడు మనోధర్మం పాటిస్తూ వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీసుకోకుండా అడుగు వేయాలి అప్పుడే సమాజంలో ఉన్నటువంటి మంచి చెడులను గ్రహించవచ్చుని,ఆడ మగ తేడా లేకుండా అందరికీ విలువనిస్తూ ముందుకు సాగడమే మనోధర్మ మానవతాన్ని మను గడను కొంతమంది విద్రోహ శక్తులు శాసిస్తున్నాయని తెలిపారు. గురువును దైవ భావంతో చూసినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుంది హిందువుల ఆరాధ దైవంగా కొలిచే గోమాతను రక్షించుకోవాలి హిందువైనా ముస్లిం అయినా క్రైస్తవులైన అందరికీ వ్యవసాయ రంగానికి ఆదరించి వెన్నంటి ఉండేటువంటి గోమాతను రక్షించుకుందాం కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవస్థాపక తెలంగాణ సాంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డు అధ్యక్షులు మాచవరం గౌరీ శంకర్ మాట్లాడుతూ ఎంతోమంది చిన్నారులు ఏ లాభం



ఆశించకుండా తనలో ఉన్నటువంటి కళను నైపుణ్యాన్ని చాటుకునేందుకు ఐదు రాష్ట్రాల నుండి వచ్చిన చిన్నారులకు ధన్యవాదాలు తెలుపుతూ చిన్నారి పిల్లలు తమ ఆటపాటలతో భరతనాట్యం కూచిపూడి వివిధ రంగాలకు ఆటలను ఆడిస్తూ ఉత్సాహభరితంగా విజయవాడలో మారుమోగింది. ఇలాంటి భవిష్యత్తు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారానే భారత దేశంలోని అన్ని వర్గాల ప్రజల కలలను కళారూపాలను జీవం పోసినట్లుగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు డాక్టర్లు జాతీయ అవార్డు గ్రహీతలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమముకి బంగారు తాతారావు,డాక్టర్ పెదగాడి మోహన్,నర రవిశంకర్,గుర్రం జయరాజ్,అలియాస్ రాంబాబు,ఫరాక్,శ్రీవల్లి కైరిక నందిని ఏనుగు సాయి తిరుమల రెడ్డి కార్యక్రమంలో పాల్గొని,అనంతరం కళాకారులకు బహుమతి తో పాటు ప్రధానోత్సవం జరిగింది ఫీల్డ్ ఘనంగా సన్మానించి సత్కరించారు.

# విదేశీ విద్యా రుణాలు.. కీలకమైన 7 అంశాలు..



ఇటీవలి కాలంలో విదేశీ విద్యను కోరుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో విద్యా రుణాలకు కూడా డిమాండ్ నెలకొంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్యా రుణాలను అందించే నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన 7 కీలకాంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

మొత్తం ఖర్చులపై అవగాహన ఉండాలి: విద్యార్థులు విదేశీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకున్నప్పుడు ట్యూషన్‌తో పాటు వసతి, జీవన వ్యయాలు, ప్రయాణ ఖర్చులు, బీమా, ఇతరత్రా అనుకోకుండా తలెత్తే ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. తద్వారా ఎంత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనేది తెలుస్తుంది. అవసరానికి మించి తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ లెక్కలు వేసుకోవడానికి ఎడ్యుకేషన్ లోన్ ఈఎంఐ కాల్క్యులేటర్, కాలేజ్ కోర్స్ ఎక్స్‌పెన్సెస్ కాల్క్యులేటర్ వంటి టూల్స్ ఉపయోగపడతాయి. సమగ్ర పరిశోధన అవసరం: ఈ దశ పూర్తయ్యాక, అందుబాటులో ఉన్న వివిధ రుణాల ఆప్షన్లు, అర్హతలు, వడ్డీ రేట్లు, మంజూరు విధానాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు, సహ%-%రుణగ్రహీత అవసరాలు, హామీలు, ప్రాసెసింగ్ ఫీజులపై పరిశోధన

ఖర్చులన్నింటికీ సరిపోయేలా ఉండాలి: కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు సమగ్ర విద్యా రుణాలను అందిస్తున్నాయి. అంటే ట్యూషన్ ఫీజులు, ప్రయాణ ఖర్చులు, వసతి ఖర్చులు, లెర్నింగ్ డివైజెస్ కొనుగోలు, జీవన వ్యయాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడే విధంగా లోన్స్ ఇస్తున్నాయి. దీనివల్ల ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చదువు, కెరియర్‌పై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది.

డాక్యుమెంటేషన్ ప్రధానం: విద్యార్థులు అవసరమైన అన్ని డాక్యుమెంట్ల చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలి. వాటన్నింటినీ సరిగ్గా సమర్పిస్తే సకాలంలో రుణాన్ని మంజూరు చేసే అవకాశాలు మెరుగుపడతాయి. వేల్యుయేషన్‌పై అవగాహన ఉండాలి: రుణ ప్రొఫైల్స్‌ను మదింపు చేసేందుకు విద్యార్థి%-%కేంద్రీకృత విధానాన్ని కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు అమలు చేస్తున్నాయి. సహ%-%రుణగ్రహీత ఆర్థిక నేపథ్యంపైనే ఆధారపడకుండా విద్యార్థి అకడమిక్ పనితీరు, ప్రవేశ పరీక్ష స్కోర్లు, ఎంచుకున్న కోర్సు .. యూనివర్సిటీ, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలి: ముందస్తు అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయడానికి, పత్రాలు తనిఖీ చేయడానికి, రుణాన్ని ఖరారు చేయడానికి ఆర్థిక సంస్థకు కొంత సమయం అవసరవుతుంది. సంస్థను బట్టి అప్రూవల్ ప్రక్రియ వివిధ రకాలుగా ఉంటుంది కాబట్టి వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయానికి రుణం మంజూరయ్యేలా చూసుకోవడానికి వీలవుతుంది.

స్మార్ట్ రీపేమెంట్ వ్యూహం ప్లాన్ చేసుకోవాలి: లోన్ తీసుకున్న తర్వాత నుంచి వడ్డీని కొంత కొంతగా కట్టుకుంటూ వెళ్లడం మంచిది. ఎందుకంటే గ్రేస్ పీరియడ్ ఉన్నప్పటికీ ఆ వ్యవధిలో వడ్డీ పడకుండా ఉండదు. ముందు నుంచి చెల్లించడం ప్రారంభిస్తే విద్యార్థులు ఆర్థికంగా మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

# దుబాయ్‌లో ఎయిర్ ట్యాక్సీ నిర్వహణకు రంగం సిద్ధం

దుబాయ్‌లో ఎయిర్ ట్యాక్సీల నిర్వహణకు రంగం సిద్ధమవుతుంది. దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఏరియల్ ట్యాక్సీలు నడిచేందుకు వీలుగా 'వెర్టిపోర్ట్'(ఎయిర్ టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే ప్రదేశం)లను ఏర్పాటు చేసేందుకు అక్కడి స్థానిక ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌కు దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అంగీకారం తెలిపారు. దాంతో దుబాయ్ మొదటిసారి అర్బన్ ఏరియల్ ట్రాన్స్‌పోర్ట్ సేవలందించే దిశగా ప్రయత్నాలు చేస్తుంది. 3,100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోయే వెర్టిపోర్ట్‌లో టేకాఫ్, ల్యాండింగ్ జోన్‌లు, ఎయిర్‌క్రాఫ్ట్ ఛార్జింగ్ స్టేషన్లు, టాక్సీ పార్కింగ్ ప్రాంతాలను సిద్ధం చేయనున్నారు. ఏటా సుమారు 1,70,000 మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ప్రపంచ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఎయిర్ కండిషన్డ్ వెర్టిపోర్ట్‌లను సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ కంపెనీల సహకారం తీసుకోనున్నారు. జాబీ ఏవియేషన్, సైపోర్ట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్‌కు తమ సేవలందించనున్నాయి. జాబీ ఏవియేషన్ విమానాల తయారీ, కార్యకలాపాలకు బాధ్యత వహిస్తుంది. స్కైపోర్ట్ మౌలిక సదుపాయాల రూపకల్పన, నిర్వహణను పర్యవేక్షిస్తుంది. రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) కొత్త ప్రాజెక్ట్‌ను ప్రస్తుత రవాణా వ్యవస్థలతో అనుసంధానిస్తుంది. ఈ ఎయిర్‌ట్యాక్సీ సర్వీసులను 2026 ప్రారంభంలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

జాబీ ఏవియేషన్ తయారు చేసిన ఏరియల్ టాక్సీ ఎస్4 మోడల్ సున్నా ఉద్గారాలతో పర్యావరణ అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనంగా ప్రసిద్ధి చెందింది. అది నిలువుగా టేకాఫ్, ల్యాండ్ అవ్వగలదు. దీని గరిష్ఠ వేగం 321 కిమీ/గం. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 160 కి.మీ వరకు ప్రయాణిస్తుంది. ఎస్4 ఒక పైలట్, నలుగురు ప్రయాణీకులను తీసుకువెళ్లగలదు. సంప్రదాయ హెలికాప్టర్‌ల కంటే చాలా తక్కువ శబ్దం చేస్తూ ప్రయాణిస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆర్‌టీఏ జనరల్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (జీసీఏఏ), దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీసీఏఏ), ద

## సామాన్యులకు బడ్జెట్ ఎందుకు ముఖ్యం.. మంత్రి నిర్మలమ్మ అంచనాలు ఏంటి?

ప్రజల జీవితాన్ని సులభతరం చేసేందుకు పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది కాకుండా, మీడియా కథనాల ప్రకారం.. ఆదాయపు పన్నుకు సంబంధించిన నిబంధనలను కూడా ప్రభుత్వం మార్చవచ్చు. తద్వారా ఈ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు..కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. దీనిలో దేశవ్యాప్తంగా ప్రజలు, యువత, రైతులు, మహిళలు, వ్యాపారవేత్తలు అభివృద్ధిని ఆశిస్తున్నారు. జిడిపి వృద్ధి రేటు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రభుత్వం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు. దీనిని ఎదుర్కోవడం ప్రభుత్వానికి పెద్ద సవాలు. అయితే వీటన్నింటి మధ్య సామాన్యులు అంటే మధ్యతరగతి వారు బడ్జెట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రభుత్వ బడ్జెట్ 2025పై మధ్యతరగతి ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. మెరుగైన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నారు. మెరుగైన విద్య, భద్రత కూడా ఆశిస్తున్నారు.ఏ మార్పులు జరగవచ్చు?2025 బడ్జెట్‌లో ప్రభుత్వం ఏం ప్రకటించనుంది? భారతదేశం ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా విడుదల చేసిన డేటా దేశానికి ఆందోళన కలిగిస్తుంది. గత త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి 5.4 శాతానికి చేరుకుంది. వినియోగం కూడా తగ్గింది. మధ్యతరగతి ప్రజలలో విపరీతమైన వినియోగం ఉంది. అధిక ద్రవ్యోల్బణం రేట్లు సబ్బు నూనె నుండి కార్ల వరకు అన్నింటి ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల బడ్జెట్ నుండి మధ్యతరగతి అతిపెద్ద నిరీక్షణ పన్నులలో కోత, తద్వారా వారు తక్కువ ఖర్చు చేయాలి. అలాగే వారి ఆదాయంలో కొంత ఆదా చేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి, వినియోగాన్ని పెంచడానికి సంవత్సరానికి రూ. 15 లక్షల వరకు సంపాదించే వ్యక్తులపై పన్ను తగ్గింపును ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇదే జరిగితే లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలుగుతుంది.